

# బెస్ట్ విషెస్ టు గద్దె సింధూర

కాటుకతో తీర్చిదిద్దిన మీనాల్లాంటి కళ్ళు.. కలువరేకుల్లా కనిపించే పెదవులతో విరిసిన మందారంలాంటి ముఖంతో కనిపించే సింధూర నిజంగా అందగత్తె. కావ్యనాయికలుగా కవులు వర్ణించే వర్ణనలు సింధూరకు సరిపోతాయని చెప్పవచ్చు. అన్నింటికి మించి తెలుగు సౌందర్యం ఆమెను ఉన్నత శిఖరాలకు చేర్చింది. సింధూర కుందనపుబొమ్మే కాదు. ఆమె హృదయం మంచికి మారుపేరు అని ఆమె సన్నిహితులు, స్నేహితులు చెబుతారు. చైనాలోని హైనాన్ దీవిలో ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొంటున్న గద్దె సింధూరకు కిరీటం దక్కాలని, ప్రపంచ అందాల సుందరిగా విజయకేతనం ఎగురవేయాలని మనమంతా ఆమెకు బెస్టాఫ్‌లక్ చెబుతాం.











## త్రిషాకు రజనీ సిఫార్సు!

తెలుగు, తమిళ చిత్రాల్లో బిజీ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న త్రిషాకు తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ సరసన నటించే అవకాశం చివరిక్షణంలో చేజారింది. నీ మనసు నాకు  తెలుసు సినిమా ద్వారా తెలుగు సినీరంగంలోకి ప్రవేశించిన మిస్ చెన్నై త్రిషా వర్షం సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా అగ్రశ్రేణి హీరోయిన్‌గా మారింది.  నువ్వొస్తానంటే నేనొద్దంటానా లాంటి హిట్ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని త్రిషా చూరగొంది. త్రిషా ప్రస్తుతం తెలుగులో ప్రభుదేవా దర్శకత్వంలో వస్తున్న పౌర్ణమి చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా తమిళంలో కూడా అనేక చిత్రాల్లో త్రిషా నటించింది. తమిళంలో విజయ్ సరసన ఆది అనే చిత్రంలోను, సూర్య సరసన ఆరు అనే తమిళ చిత్రంలోను ఆమె హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రాలు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్‌ను సంపాదించుకున్నాయి. తమిళ, తెలుగు చిత్రాల్లో బిజీహీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న త్రిషాకు బంగారంలాంటి  రజనీకాంత్ సరసన నటించే అవకాశం చివరిక్షణంలో చేజారింది. ఈ అవకాశాన్ని శ్రియ తన్నుకుపోయింది. దాంతో దిగాలుపడ్డ త్రిషాకు మరో సువర్ణావకాశం లభించింది. అదే తెలుగులో సూపర్‌స్టార్‌గా ఉన్న చిరంజీవి సరసన స్టాలిన్ అనే చిత్రంలో హీరోయిన్‌గా నటించే అవకాశం త్రిషాకు దక్కింది. కాదా ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిషా పేరును రజనీకాంత్ సిఫార్సు చేశారని వార్త. రజనీకాంత్ సిఫార్సుమేరకే ఆమెకు

